


అసహజమైన ప్రేమల పట్లా అభిమానాల పట్లా నాకు విముఖత ఎక్కువ. అసలైన ప్రేమకి నిర్వచనం ఏమిటి? ఎందరో గొప్పవాళ్ళు ఎన్నెన్నో రకాలుగా ప్రేమని నిర్వచించారు. ఎవరెన్ని విధాలుగా అర్థం చెప్పినా నా ఉద్దేశ్యంలో మాత్రం ప్రతిఫలాపేక్ష లేని అనురాగమే నిజమైన ప్రేమ. మొదటి నుంచీ నా అన్వేషణ అటువంటి ప్రేమ కోసమే

మొదట్లో మామయ్య నేనంటే అంత శ్రద్ధ చూపించేవాడు కాదు. కాని, మేం అక్కడికి చేరి ఒక సంవత్సరం తిరగక ముందే, అక్కడి స్కూల్లో నేను ఫస్టు రావటం, ఊరంతా "నన్ను" 'తెలివైన కుర్రాడు. జీవితంలో బాగా పైకొస్తాడు' అని అభినందించటం చూసిన తర్వాత మామయ్య, అత్తయ్య నా ఆలనా, పాలనా బాగా చేశారనే చెప్పాలి. ఆదరణలోనూ, అభిమానంలోనూ తన కూతురితో పాటే నన్నూ సమానంగా చూసేవాడు మామయ్య. తండ్రి లేడనే లోటు నాకు అంతగా అనిపించేది కాదు.

మాధవి కూడా చాలా సౌమ్యమైన అమ్మాయి. "బావా, బావా" అంటూ నన్నంటి పెట్టుకుని తిరిగేది.

ఇక అత్తయ్య మాటకొస్తే "అల్లుడూ" అంటూ నవ్వుతూ మాట్లాడేది. ఆవిడ అలా అంటూంటే నాకు చాలా మొహమాటంగా ఉండేది. అది కాస్త మరీ బయటకు ప్రదర్శిస్తే "మామయ్యకీ, అత్తయ్యకీ అల్లుడివి కాకపోతే మరేమవు

తావ్?" అనేది అమ్మ మందలింపుగా

నా కుర్రాడా వరసలు స గతి ఆలోచిస్తే అంతేగదా అనిపించేది ఆ పల్లెటూరి నుంచి పట్నం వెళ్లి డిగ్రీ చదివినా తర్వాత బెంగుళూరులో మేనేజిమెంట్ చదివినా, నా స్వయం కృషితోపాటు మావయ్య ఇచ్చిన చేయూత నన్నొక ప్రయోజకుడ్ని చేసిందనే చెప్పాలి.

బెంగుళూరులో చదువు అయ్యాక నాకు ఉద్యోగం వచ్చింది. ఆ రోజు మామయ్య మొహం ఆనందంతో వెలిగిపోయింది. అత్తయ్య స్వీట్లు చేసింది.

మాధవి నూతి దగ్గర తువ్వాలు అందిస్తూ "కంగ్రాట్యులేషన్స్ బావా!" అంది అదోరకం సిగ్గుతో.

అమ్మ కాళ్ళకి నమస్కరించబోతే "సుఖంగా ఉండు తండ్రీ" అంది తల మీద చేయి వేసి.

ఆ మర్నాడు నా ప్రయాణం. గదిలో ప్రయాణానికి కావల్సినవి సర్దుకుంటున్నాను.

వీధి అరుగుమీద మామయ్య "అవునండి చౌదరిగారూ! చిన్నప్పట్నుంచి పెంచి పెద్దచేసి ఇతవాణ్ణి చేసింది ఎందుకంటారూ! ఇంటల్లుడు అవుతాడనేగా?...బయటవాళ్ళకిచ్చినా వేలకి వేలు ఇస్తేనేగాని పెళ్ళికొడుకు దొరకడు గదండీ....ఆ ఖర్చేదో ఇలా వీడిమీద పెట్టాను" అని ఎవరితోనో అంటున్న మాటలు నా చెవిన పడ్డాయి.

నాకు మనసుఅదోలా అయిపోయింది. చిన్నప్పట్నుంచీ మామయ్య నా మీద చూపించిన ప్రేమ, ఖర్చుపెట్టిన డబ్బు, చిన్న చిన్న అల్లికలుగా నాకు తెలియకుండా నా చుట్టూ ఒక వలని తయారు చేశాయి అనుకున్నంత అసహ్యం వేసింది. మామయ్య ఆదరణ వెనుక స్వార్థంతో కూడిన ప్రయోజనం ఉందని తెలిశాక ఆయనమీద ఉన్న గౌరవం అంతా ఒక్కసారి నేలమట్టం అయింది.

మామయ్య మీద ఉండే కృతజ్ఞతా భావంతోనైనా మాధవిని పెళ్ళి చేసుకోవాలని అంతకుముందు తీసుకున్న నిర్ణయాన్ని ఆ నిముషంలో నే మార్చుకున్నాను. ఆస్వార్థానికి కట్టుబడి దాని సరా తలూపి మాధవిని చేసుకోవాలని నాకు అనిపించలేదు.

అదే మామయ్యతో అంటే-

"మరేమనుకున్నావోయ్, ఇన్ని చేసిందీ... నీ మీద వేలు ఖర్చుపెట్టడానికి నాదగ్గర తేరగా ఉందనుకున్నావా?" అన్నాడు పెద్దగా నవ్వి.

నా మనసు చివుక్కుమంది.

నేనేమైనా గొర్రెనా మేకనా తయారు చేసి తిండిపెట్టి కసాయివాడికి అమ్మటానికి,

-'నో' అన్నాను మాధవిని చేసుకోవడంపట్ల నా నిర్ణయం తెలియజేస్తూ.

అంతే...మామయ్య నన్ను తిట్టిన తిట్లకీ-పెట్టిన శాపాలకీ అంతులేదు.

కృతఘ్నుడ్ని అన్నాడు. జీవితంలో పైకి రానన్నాడు.

ఇక అత్తయ్య నావైపు ఎంత ఈసడింపుగా చూసిందంటే, జీవితంలో అది నేను నా మనోఫలకంపై నుంచి తొలగించలేను. నేను పట్టించుకోలేదు. నా బాధల్లా, తలుపువారగా నిలబడి గుడ్లనీరు కుక్కుకుని విలవిల్లాడుతున్న పుత్తడి బొమ్మ-మాధవి-ఎంతగా నలిగిపోతోందో అనే.

అందువల్ల మాధవికి ఏరి కోరి మంచి సంబంధం చూడాలనుకున్నాను. అనుకున్నట్లుగానే రెండు నెలల్లో మాధవికి బెంగుళూరులో నాతో చదివిన చంద్రశేఖరికి పెళ్ళి జరిపించాను. అన్నీ నేనే దగ్గరుండి చేయించాను మామయ్య నిర్లిప్తంగా ఉండిపోయాడు.

పెళ్ళి అయ్యాక ఒక నెలరోజులు ఆగాక అమ్మని నా దగ్గరికి హైదరాబాద్ తీసుకెళ్ళాలని నిర్ణయించుకున్నాను.

అమ్మకి ప్రశాంతంగా ఉంటుందని గాంధీనగర్‌లో ఒక మేడమీద పోర్షను అద్దెకి తీసుకున్నాను. అదిగో...ఇదిగో అంటూ అమ్మ వచ్చేసరికి మూడు నెలలు పట్టింది.

ఆ మరుసటి సంవత్సరం రాధతో నాకు పెళ్ళి అయ్యింది. బంజారాహిల్స్‌లో ఇల్లుతీసుకుని అందులోకి మారాం

పెళ్ళయిన నాలుగు నెలలు గడిచిన తర్వాత, ఒక రోజు....

రాత్రి తొమ్మిది గంటలయింది.

బేగంపేట ఎయిర్‌పోర్టు ట్యూబ్‌లైట్ల కాంతిలో వెలిగిపోతోంది. ఎయిర్‌పోర్టు లోంచి బయటికి అడుగుపెట్టిన నాకు చల్లటిగాలి మెత్తగా శరీరాన్ని తాకింది. పార్క్ చేసి ఉన్న కారు వైపు నడిచాను.

మూడు రోజుల క్రితం బొంబాయి నుంచి వచ్చిన మా బాస్‌ని వెనక్కి పంపించటంతో ఆయన పర్యటన సంతృప్తికరంగా ముగిసిందనే చెప్పవచ్చు. సంవత్సరం పొడుగునా సరిగ్గా ఉన్న విషయాలు ఒక్కోసారి ఇలా బాస్‌లు వచ్చినపుడే మారాం చేస్తుంటాయి. అటువంటి తలనెప్పులులేకుండా ఈపర్యటన సవ్యంగానే జరిగింది.

కారు స్టార్ట్‌చేసి అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్‌లోంచి బయటపడేసరికి ఓ పది నిముషాలు పట్టింది. యాక్సిలేటర్ మీద కాలు బలంగా నొక్కి సీట్లో సర్దుకుని కూర్చున్నాను.

అన్ని విధాలా ఆనందంగా ఫీలవ్వవలసిన సమయమే అయినా మనసంతా అశాంతితో నిండి ఉంది. కారణం ఎయిర్‌పోర్టులో జరిగింది పదే పదే గుర్తుకి రావటమే.

బాస్, నేను రెస్టారెంట్‌లో కూర్చుని బీరు తాగుతూ మాట్లాడుకుంటున్నాం. నీకు పెళ్ళయి నాలుగు నెలలు అయింది కదా ఎలా ఉంది మారీడ్ లైఫ్?" అడిగాడు బాస్.

"బాగానేవుంది సార్ అయినా సేల్సు లైన్‌లో ఉన్నవాళ్ళకి పెళ్ళి ఒకసమస్యే



"చూడు మిస్టర్! మా చిన్నమ్మాయికి పద్దెనిమిదేళ్ళు ఆమెను చేసుకున్నవారికి పదివేలు కట్నం!"

మా రెండో అమ్మాయికి ఇరవై రెండేళ్ళు! ఆమెను చేసుకుంటే ఇరవై వేలు కట్నం!"

మా మూడో అమ్మాయికి ముప్పయి ఏళ్ళు అమెను చేసుకుంటే ముప్పయి వేలు!

"మీకు యాభయ్ ఏళ్ళ అమ్మాయిలెవరూ లేరాండీ" ఆశగా, అడిగాడు యువకుడు.

కదంట. నల్గురికీ, వాళ్ళనికి ఇద్దరికీ సమానంగా న్యాయం చెయ్యటం కత్తి మీద సాము లాంటిది"

అవుననుకో శ్రీకాంత్. కాని, ఇంకో విషయం కూడా నువ్వు గమనించాలి. భార్యని బిజినెస్‌కి ప్రతిబంధకంగా మాత్రమే గాక ఇంకో యాంగిల్‌లోంచి కూడా చూసే అవకాశము ఉంది. మన బిజినెస్‌కి గవర్నమెంటు ఆఫీసర్లతో చాలా పని ఉంటుంది కదా! ఈ పనిలో భార్యని ఒక రకంగా ఉపయోగించుకోవచ్చు. ఈ ఆఫీసర్లతో స్నేహం పెంచుకునేటప్పుడు నువ్వు వాళ్ళ ఇళ్ళకి నీ భార్యతో సహా వెళ్ళావనుకో, అప్పుడామె ఆ ఆఫీసర్ల భార్యలతో పరిచయం పెంచుకోవచ్చు. దీనివల్ల నీకూ, వాళ్ళకి ఏర్పడే ఫ్రెండ్‌షిప్ వేరే రకంగా ఉంటుంది. ఇది మన బిజినెస్‌లో ఎంతైనా ఉపయోగపడుతుంది..."

నేను దేనికైతే పూర్తిగా వ్యతిరేకినో ఆ విషయమే చెప్పాడు బాస్. వ్యక్తిగత జీవితంలో ప్రతిఫలాపేక్షలేని అభిమానం కోరుకునేవాడిని అవటంచేత కపటప్రేమలతోనూ కుతంత్రాలతోనూ ఉండే బిజినెస్ లైఫ్ నుంచి పెర్సనల్ లైఫ్ విడిగా ఉండాలని నా నమ్మకం.

ఆలోచనల్లోంచి ఈ లోకంలోకి వచ్చేసరికి కారు బంజారాహిల్స్‌లో ఇంటిని సమీపించింది.

రాధ గుమ్మంలోనే ఎదురైంది. తన చేతులు నా మెడచుట్టూ వేసి "మూడు రోజుల్నుంచి పెళ్ళాం వైపు చూడటానికి కూడా తీరికలేదు దొరగారికి" అంది గోముగా.

మల్లెల వాసన గుప్పుమంది.

"ఇప్పుడింక అంతా తీరికేగా" అన్నాను నడుంచుట్టూ చెయ్యివేస్తూ.

రాధ తెల్లచీర కట్టి, తలంటిపోసుకున్న కురులు వదులుగ జడవేసి మల్లెపూలు పెడితే చాలు నా గుండె లయ తప్పటానికి.

పెదవులమీద సున్నితంగా ముద్దు పెట్టుకున్నాను.

"అమ్మ పడుకుందా?" అడిగాను టై విప్పుకుంటూ.

"భోంచేసి ఇప్పుడే పడుకున్నారు."

స్నానంచేసి భోజనానికి కూర్చున్నాను.

"ఇవ్వాళ అన్నీ మీ కిష్టమయినవే చేశాను. బంగాళదుంప వేపుడు, గుత్తి వంకాయకూర, పొట్లకాయ పెరుగు పచ్చడి, వంకాయ పచ్చి పులుసు..."

"ఏమిటోయ్ ఇవ్వాళ విశేషం. ఇంత ఓపిక చేసుకున్నావు."

"మీ కిష్టం గదా. అదే విశేషం"

కొసరి కొసరి తినిపించింది రాధ. ఇద్దరం భోజనం పూర్తి చేశాం.


భారంగా పక్కమీద వాలాను. ఈ మధ్య ఇంత హెవీగా తినలేదు. వంటింటి తలుపువేసి తాంబూలంతో సహా వచ్చింది రాధ. పక్కమీద కూర్చుని తమలపాకులు చుట్టి ఇస్తోంటే ఒక్కొక్కటే నములుతున్నాను. నేను కలలలో ఊహించుకున్న స్వర్గం ఇదే

"ఏమండీ" నా చేతిమీద రాధ చెయ్యి పడి ఆపింది

"ఏమిటి చెప్పు" ఆనంద సమాధిలోంచి అయిష్టంగా బయటికి వచ్చాను.

"మరే.... మరే..." నా జుట్టు గోముగా సవరించింది.

"తొందరగా చెప్పవోయ్, టైంవేస్టు




రాష్ట్రలెవల్ కార్టూన్ల పోటీలో కన్సోలేషన్ బహుమతి పొందిన కార్టూన్

చేస్తున్నావు సుమా" అన్నాను రాధ పెదవులు అందుకోవటానికి ప్రయత్నిస్తూ

"ఉష్...అబ్బ...ఉండండి...మరే నాకు ఒక నెక్లెస్ కొనిపెట్టరూ?" అడిగింది గారం చేస్తున్నట్లుగా.

ఒక్క నిముషంలో అంతా అర్థం అయింది. మత్తు వెంటనే వదిలింది.

స్వార్థం! ఎన్ని రంగుటద్దాలలోంచి చూపించినా దాన్ని నేను గుర్తుపట్టగలను!

రాధను చిరు దూరంగా జరిగాను. బలవంతంగా కోపం ఆపుకున్నాను.

"చూడు రాధా! నేను ఎవడయినా స్వార్థాన్ని భరించగలనేమోగాని, దాంపత్యంలో మాత్రం భరించలేను మనిద్దరి మధ్య ఉండవలసింది నిష్కల్మషమైన ప్రేమ అంతే. రోజూ లేచినదగ్గర్నుంచి బిజినెస్ కోసం నా మీద ప్రేమ కురిపించేవాళ్ళు వందలమంది ఉన్నారు. దాంపత్య జీవితంలో అలాంటి కపట ప్రేమ అంటే నాకు అసహ్యం. నువ్వు నా భార్యవి. నేను చెయ్యగలిగినంతలో, నా ఊహకందినంతలో నీ కోరికలు తీర్చటం నావిధి అవిగాక నీకు ఎప్పుడు ఏది కావాలన్నా నాతో చెప్పు దానికి ఇదంతా చెయ్యవలసిన అవసరం లేదు. ఇంకెప్పుడూ ఇలా చెయ్యకు"

నేను హఠాత్తుగా ఎందుకంత సీరియస్ అయ్యానో అర్థం కాని రాధ ఆశ్చర్యంగా నావైపు చూస్తూ ఉండిపోయింది.

నేను అటు తిరిగి పడుకున్నాను.

మర్నాడు పొద్దున్న వైజాగ్ టూర్ వెళ్ళటానికి సిద్ధం అవుతున్నాను, సూట్‌కేస్‌లో బట్టలు సర్దుతుంటే నా దగ్గరికి కాఫీ కప్పుతో వచ్చింది రాధ నేను కాఫీ సిప్ చేస్తోంటే అంది

"ఏమండీ రాత్రి పొరపాటుగా ప్రవర్తించాను-నన్ను క్షమించండి."

ఆమె కళ్ళల్లో నీళ్ళు నిండివున్నాయి. ఒక్క క్షణం జాలేసింది నాకు.

"పరవాలేదు రాధా కొత్తగా పెళ్ళయిన మనం ఒకళ్ళనొకళ్ళు అర్థం చేసుకోవటానికి టైం పడుతుంది కదా మనుషుల మనస్తత్వాలు ఇలాంటి సంఘటనలవలనే సరిగ్గా తెలుస్తాయి రాత్రి జరిగిన దానివల్ల నేను నీకు సరిగ్గా అర్థం అయితే అంతే చాలు" అన్నాను లాల

నగా ఆమెని దగ్గరికి తీసుకుంటూ.

సూట్‌కేస్‌తో హాల్లోకి వచ్చిన నాకు అమ్మ పూజ అయిపోయినగుర్తుగా పూజ గదిలోంచి గంట వినపడింది.

పూజగది దగ్గరికి వెళ్ళాను. "అమ్మా నేను వైజాగ్ టూర్ వెళుతున్నాను." అన్నాను లోపలికి తొంగిచూస్తూ.

"ఉండు నాయనా...వస్తున్నాను" అంది అమ్మ పళ్ళెంలో ప్రసాదం అమరుస్తూ,

కొద్దిసేపట్లో పూజగదిలోంచి అమ్మ బయటికి వచ్చింది. చేతిలో ఇత్తడిపళ్లెం. అందులో ఒక ప్రక్క దేవుడికి హారతి ఇచ్చిన కర్పూరం మండుతోంది, రెండో పక్క వడపప్పు ప్రసాదం. మధ్యలో చిన్న రాగి గ్లాసులో తీర్థం, అందులో ఉద్ధరణె ఉన్నాయి


కర్పూరం కళ్ళకద్దుకున్నాను. ఉద్ధరిణెతో నా చేతిలో అమ్మ పోసిన తీర్థం తాగాను.

ప్రసాదం చేతిలో పెడుతూ అమ్మ, "ఏం ఉద్యోగాల్లో ఏమిటో క్షణం తీరిక లేదు కదా. ఈ టూర్లల్లో సరిగ్గా తిండి తినక ఎలా చిక్కిపోయావో చూడు. ఇలాగయితే నీ ఆరోగ్యం పాడైపోదురా" అంది ఆప్యాయత, ఆదుర్దా కలిపిన కంఠంతో

ప్రసాదం తీసుకుంటున్న నాకు అమ్మ కళ్ళల్లో నేనంటే ఉన్న అవ్యాజమయిన ప్రేమ, నా క్షేమం కోసం తపన తొణికిసలాడాయి, తల్లి ప్రేమలోవుండే నిష్కల్మషమైన నిర్మలత్వం చూసి నా కళ్ళు చెమర్చాయి.

భగభగ మండే ఎడారిలో ఒంటరిగా ప్రయాణిస్తూ అలసిపోయిన నాకు ఎక్కడినుంచో ఒక కోయిల స్వరం తీయగా, హాయిగా వినిపించింది.


60 రోజుల ఉచిత వాడకం




నేషనల్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ సెట్ 170/- లకే పొందే చక్కటి అవకాశం. పోస్టేజి, ప్యాకింగ్, సేల్స్ టాక్స్ కలిపి. ప్రతి ట్రాన్సిస్టర్‌తో పాటు ఒక కాసెట్ ఉచితం.



మీకు తృప్తినివ్వని యెడల త్రిప్పి పంపేయవచ్చు. మీ ఆర్డర్లను ఇంగ్లీష్ లేదా హిందీలోనే క్రింది చిరునామాకు పంపండి.

GENEVA ELECTRONICS (J.H)
P. B. No. 9432, Delhi-110 051.